


జై గురుదేవ్

ఆనంద ఋషి ఫౌండేషన్

# సహజ ఆనంద యోగ

# గురువాణి



సేకరణ : విజయానంద్ జి

❖ సులభంగా, క్లుప్తంగా చెప్పబడిన వేదాంతమే - **సామెత.**

❖ మిత ఆహారం శరీరానికి, మిత వ్యవహారం మనస్సుకు - **సుఖం.**

❖ గిరులు, నదుల వలె "జ్ఞానులు" మానవాళికి **ఉమ్మడి సొత్తు.**

❖ నిజమైన ఆధ్యాత్మిక సూక్తి ఆలోచింప చేయదు., ఆలోచన **లేకుండా చేస్తుంది.**

❖ ఇద్దరు కొట్టుకుంటే.. ఒక్కరే గెలుస్తారు. రాజీపడితే... **ఇద్దరూ గెలుస్తారు.**

❖ కర్మలు, క్రియలు అనేకం ఉండొచ్చు... 'కర్త' ఎప్పుడు **ఏకవచనమే.**

❖ అన్వేషణకు సమాధానం -- **అన్వేషించేవాడే.**

❖ 'వేదాంతం' అంటే **వాదాలకు అంతం.**

❖ ధనం మీద వ్యామోహం తొలగిపోవడమే **ధనయోగం** .

❖ 'నేను జయ' అన్నదాంట్లో:- నేను - **పరం;** జయ - **ఇహం.**

❖ 'ఆత్మ' విచారం చేయకుంటే., 'లోక' విచారం **చొరబడుతుంది.**